# ఆదిలాబాద్ - మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 06 ఏప్రిల్ ,2024,పేజీలు 08


## వేసవిలో ప్రజలందరికీ సరిపడా త్రాగునీటిని అందించాలి

**- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వేసవికాలం పూర్తి అయ్యేవరకు ప్రజలందరికీ సరిపడా త్రాగునీటిని అందించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలో గల ఎల్లంపల్లి ప్రాజెక్టు, మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ లను మిషన్ భగీరథ ఈ. ఈ. మధుసూదన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లంపల్లి ప్రాజెక్టు సెగ్మెంట్ పరిధిలో వేసవికాలం పూర్తయ్యే వరకు నిరంతర త్రాగునీటి సరఫరాకు కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి అందుతున్న త్రాగునీటి సరఫరా ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని, సమస్యలు తలెత్తినట్లయితే త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకం క్రింద జిల్లాలో జరుగుతున్న నీటి సరఫరాపై ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. ఓ. హెచ్. ఎస్.ఆర్.ట్యాంకులు,పవర్ బోర్స్ పాయింట్ల ద్వారా సరిపడా నీటిని అందించడంతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను, స్థానిక నీటి వనరులను గుర్తించి నీటి పరీక్షించి తాగేందుకు అనువుగా ఉండే వాటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల ద్వారా ప్రతి రోజు నీటిని సరఫరా చేయాలని తెలిపారు. పైప్‌లైన్ల లీకేజీసమస్యలు, బోర్‌వెల్‌ల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించి నీటి సరఫరాను పున:రుద్ధరించేలా త్వరితగతిన పనులు చేపట్టాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని 6 మున్సిపాలిటీలకు నీటి తరలింపుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత అధికం అవుతున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,వచ్చే 3 నెలలు ప్రతి ఇంటికి అందించేలా కార్యచరణ రూపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో డా. బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలకు ఎస్.పి. సురేష్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, షెడ్యూల్డ్ కులముల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులతో హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం అనేక సంస్కరణల ద్వారా విశేష కృషి చేశారని అన్నారు. 29 సంవత్సరాల పాటు వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా విశిష్ట సేవలు అందించారని, హరిత విప్లవ ఉద్యమంలో భాగస్వామిగా, ఆహార, రక్షణ శాఖ మంత్రిగా ఎన్నో సేవలు అందించారని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ తన ఆశయాలను ఆచరణ రూపంలో చూపించారని, మహనీయుల ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. విద్య అన్నిటికీ మూలమని, విజయాలకు మార్గమని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, డి. ఎస్. పి. సదయ్య, కలెక్టరేట్ ఉద్యోగులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## అగ్రిమెంటును అమలు చేయని సింగరేణి యాజమాన్యం

**- మౌన వ్రతం వహిస్తున్న గెలిచిన సంఘాలు**

**- నష్టపోతున్న సింగరేణి కార్మికులు**

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్.**

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బొగ్గు గని కార్మికులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన ఒప్పందాన్ని ఏర్పాటు చేసి బేసిక్ ను, ఇతర అలవెన్సు లను పెంచుకుంటూ పోతారు. కోల్ ఇండియా యాజమాన్యంతో చేసుకున్న వేతన ఒప్పందాలను కోల్ ఇండియా అనుబంధ సంస్థలతో పాటు సింగరేణి యాజమాన్యం కూడా అమలు చేయాల్సి ఉంటుంది. బొగ్గు గని కార్మికుల కోసం దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం కార్మిక సంఘాలు కలిసి చేస్తున్న వేతన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయకపోవడం వల్ల కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. కోల్ ఇండియాలో 2011లో అలవెన్స్ లపై ఆదాయ పన్ను మినహాయిస్తూ చేసుకున్న ఒప్పందం ప్రకారం కోల్ ఇండియా యాజమాన్యం కార్మికులకు తిరిగి చెల్లిస్తుంటే సింగరేణిలో ఇప్పటివరకు గెలిచిన సంఘాలు మౌన వ్రతం పాటిస్తూ ఆ ఒప్పందాన్ని అమలు చేయకపోవడం వలన కార్మికులు ఆదాయ పన్నుతో లబోదిబోమని అంటున్నారు. ఒక్కొక్కరికి ఈనెల ఆదాయపన్ను రికవరీ చూసుకున్నట్లయితే అన్నీ రికవరిలు కలిపి తమ జీతంలో 50% కంటే ఎక్కువే రికవరీ కావడంతో జీతం చిట్టి చూసుకున్న కార్మికులు ఏ సంఘం గెలిచిన కార్మికులకు ఒరిగేదేమీ లేదని, తమ పైరవీలే కొరకే ఎన్నికలు పెట్టుకుంటున్నారని అనుకుంటున్నారు. 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో అన్ని సంఘాలు అలవెన్స్ లపై ఆదాయ పన్ను మినహాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 2023 డిసెంబర్లో జరిగిన ఎన్నికల్లో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా, ఐఎన్టీయూసీ కొన్ని ఏరియాల్లో ప్రాతినిధ్య సంఘంగా గెలిచినప్పటికీ ఇప్పటికీ గుర్తింపు పత్రం మాత్రం యాజమాన్యం ఇవ్వలేదు. రెండు సంవత్సరాల కాలంతో ఎన్నికలు నిర్వహించినప్పటికీ ఏఐటియుసి నాలుగు సంవత్సరాలు కావాలని లేఖ రాయడం వల్లే గుర్తింపు పత్రం ఆలస్యం అవుతుందని సిఐటియు, బి.ఎం.ఎస్ ఇతర ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా గెలిచిన సంఘం ఆలస్యంతో మేలని కాకుండా, వెంటనే గుర్తింపు పత్రం తీసుకుని స్ట్రక్చర్ సమావేశాలు జరిపి కార్మికులకు అలవెన్స్ లపై ఆదాయపు పన్ను ఒప్పందాన్ని అమలు చేసి తమ చిత్తశుద్ధి చాటుకోవాలని సింగరేణి కార్మికులు కోరుకుంటున్నారు.





సూర్య
www.suryaa.com
శనివారం 06 ఏప్రిల్ 2024

## మంచిర్యాల పట్టణంలో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల పట్టణ కేంద్రం లో ప్రభుత్వ కార్యాలయాల లో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.టీఎన్జీవో కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి పురస్కరించుకొని టీఎన్జీవో భవన్ మంచిర్యాలలో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో నివాళులర్పించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావు భారత దేశ ఉపప్రధానిగా చేసిన సేవలపై కొనియాడుతూ వారి మార్గంలో అందరూ నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి భూముల రామ్మోహన్ కేంద్ర సంఘం



కార్యదర్శి పొన్న మల్లయ్య,జిల్లా ఉపాధ్యక్షులు కేజియా రాణి,రాంకుమార్,పబ్లిసిటీ సెక్రటరీ యూసుఫ్ మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ ఉపాధ్యక్షులు,ప్రకాష్ లక్సెట్టిపేట యూనిట్ కార్యదర్శి వేణు,సభ్యులు రోషయ్య తదితరులు పాలుగోన్నారు.

**జిల్లా పరిషత్ కార్యాలయంలో........**

డా. బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు మంచిర్యాల జడ్పీ కార్యాలయం లో ఘనంగా నిర్వహించారు.వి.గణపతి,ముఖ్య కార్య నిర్వహణాధికారి,జిల్లా ప్రజా పరిషత్, ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో కార్యాలయ పర్యవేక్షకులు,జిల్లా ప్రజా పరిషత్ మంచిర్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల పెన్నిధి డా.బాబు జగ్జీవన్ రాం

**- ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్.**

**ఆదిలాబాద్ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్**

బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం డా.బాబు జగ్జీవన్ రాం చేసిన కృషి మరువలేనిదని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ. తాడిత, పీడిత, నిమ్న జాతి వర్గాల కోసం అయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.అదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**నిర్మల్ ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్**

భారత మాజీ ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాన్ని కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డిఎస్సిడివో రాజేశ్వర్, డిఆర్‌ఓ భుజంగరావ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



**ఇచ్చోడ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్,**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలకేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు, మాజీ కేంద్రమంత్రి బాబు జగ్జీవన్ రామ్, 117 వ జయంతి వేడుకలను శుక్రవారం ఇచ్చోడ బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇచ్చోడ బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షుడు కొత్తూరు లక్ష్మణ్, మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, ఆశయాల సాధన కోసం, సమ సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతం కుమార్ రెడ్డి, ఎంపీటీసీ నిమ్మల శివకుమార్ రెడ్డి, పిఏసిఎస్ ఉపాధ్యక్షుడు బద్దం పురుషోత్తం రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు సిరిసిల్ల భూమయ్య, సంఘ గౌరవ అధ్యక్షుడు మచ్చ వెంకటేష్, నాయకులు ఉపాధ్యక్షుడు రేణిగుంట శివ, కోశాధికారి జల్ల దుర్గయ్య, కొల్లూరి సంతోష్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ అన్నెల లక్ష్మణ్, మేడపట్ల వెంకటేష్, దుబ్బాక అశోక్ ,గాయక్వాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న ఎండలు

**జైనూర్ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్**

నార్నూర్ మండలాల్లో ఎండలు దంచి కొడుతున్నాయి.ఇలియాస్ నగర్ గ్రామంలో పలు మండలాల్లో శుక్రవారం .మూడు గంటలకు 42 డిగ్రీల పగటి గరిష్ట ఉష్ణోగ్రత నమోదయిందని అధికారులు తెలిపారు. అయితే ఎండ తీవ్రత మాత్రం 44 డిగ్రీలు గా ఉన్నట్లు అనిపిస్తుందని ప్రజలు వాపోయారు.ఇది గత సంవత్సరం కంటే ఎక్కువగా ఉందని అధికారులు అంటున్నారు. ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలు కొంత అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు. రాబోయే రెండు రోజులపాటు పగటి ఉష్ణోగ్రతలు 40 నుంచి 43 డిగ్రీల మధ్య నమోదయి ఎండ తీవ్రత ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.



## జిల్లా కేంద్రంలో ఘనంగా సమతా దివస్ వేడుకలు



**ఆదిలాబాద్ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్**

స్వాతంత్ర సమరయోధుడు, మాజీ కేంద్రమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని సమతా దివస్ వేడుకలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సమక్షంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్ సి సంక్షేమ శాఖ, కార్యాలయం సమీపంలో గల బాబు జగ్జీవాన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,స్వాతంత్ర సమరయోధుడు, మాజీ కేంద్రమంత్రి, బాబు జీవన్ రామ్, దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకోవాలి



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల (మోడల్ స్కూల్)లో వచ్చే విద్యా సంవత్సరానికి 6 నుండి 10వ తరగతులలో ప్రవేశం కొరకు ఈ నెల 7వ తేదీన (ఆదివారం) రోజు నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు సంబంధించిన హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ సూచించారు. 6వ తరగతిలో ప్రవేశం కొరకు 733 మంది, 7వ తరగతికి 348 మంది, 8వ తరగతికి 248 మంది, 9వ తరగతికి 162మంది, 10వ తరగతికి 35మంది చొప్పున మొత్తం 1526 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఆదివారం ప్రవేశ పరీక్ష 6వ తరగతికి ఉ.10:00 నుండి మ.12:00 వరకు, 7 నుండి 10వ తరగతులకు మ.02:00 నుండి 4:00 వరకు నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. ప్రవేశం కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ http://telanganams.cgg.gov.in/ వెబ్సైట్ నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకొని పరీక్షకు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

## డా.బాబు జగ్జీవన్ రావ్ చేసిన సేవలు మరువలేనివి మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్,ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్ :**

బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం డా.బాబు జగ్జీవన్ రావ్ చేసిన సేవలు మరువలేనివి అన్ని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడుతూ. తాడిత, పీడిత, నిమ్న జాతి వర్గాల కోసం అయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.అదే బాటలో రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి రైతులకు నీళ్లు ఇవ్వాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం,తమ పార్టీ గేట్లు ఎత్తి ఇతర పార్టీ నాయకులును ఆహ్వానిస్తుంది

**-బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రావు.**

**- కుటుంబ పాలనను కొనసాగిస్తున్న వివేక్ వెంకటస్వామి కుటుంబాన్ని పార్లమెంట్ నుండి తరిమికొట్టాలి**

**-బీజేపీ పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్.**



**మంచిర్యాల టౌన్,ఏప్రిల్ 5,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరాబెల్లి ఆధ్వర్యంలో శుక్రవారం రైతుల పక్షాన సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా రఘునాథ్,పెద్దపల్లి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే 420 పార్టీ అని గత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు 2 లక్షల రూపాయల రుణ మాఫీ,ఎకరానికి 15 రూపాయల రైతు భరోసా,వరికి 500 రూపాయల బోనస్ వంటి అబద్ధపు హామీలను ఇచ్చి రైతులను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని అన్నారు.అప్పుడు ఉన్న టీ.అర్.స్ ప్రభుత్వం కట్టింగ్,తరుగు పేరుతో రైతులను దోచుకుటుంటే ఇప్పుడు ఉన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు సాగు నీరు అందక పంటకు ఎండిపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించకుండ రైతులను ముంచుతున్నరని అన్నారు.ఈ పార్లమెంట్ లో కుటుంబ పాలన కొనసాగిస్తున్న వివేక్ వెంకట్ స్వామి గతంలో బీజేపీ పార్టీలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ తో నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఒక్కసారి కూడా రైతుల పక్షాన అసెంబ్లీ లో మాట్లాడలేదని అన్నారు.వివేక్ వెంకట్ స్వామికి కొడుకును ఎంపీ చేయాలని తపన తప్ప ఇక్కడి రైతులను ఆదుకోవాలనే ఆలోచన లేదని అన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గత పది సంవత్సరాలలో రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, రైతులకు యూరియా కష్టాలు రావద్దని 6300 కోట్ల రూపాయలతో రామగుండం ఎరువుల కర్మాగారాన్ని పునర్ నిర్మించారని అన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో సాగు నీరు అందక రైతులు తీవ్రంగా నష్ట పోయారని వారిని ఆదుకోవాలన్న కనీస సోయి ఈ కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు,సాగు నీరు అందక ఎండిన పంటలకు ఎకరానికి 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రజనీష్ జైన్,దుర్గం అశోక్,పట్టి వెంకట కృష్ణ,ముల్కల్ల మల్లా రెడ్డి,కోయ్యాల ఏమాజి,పెద్దపల్లిపురుషోత్తం,నగునూరి వెంకటేశ్వర్ గౌడ్,పురుషోత్తం జాజు,మున్నరజ సిసోడియా,మోటపలుకుల గురువయ్య,ఆకుల అశోక్ వర్ధన్,కొంతం శంకరయ్య,గుండా ప్రభాకర్,రేకొందర్ వాణి, మోటపలుకుల తిరుపతి,కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి,జోగుల శ్రీదేవి,బొద్దున మల్లేష్, బోలిషెట్టి అశ్విన్,వంగపల్లి వెంకటేశ్వర రావు, గడ్డం స్వామి రెడ్డి,గోపతి రాజయ్య,వీరమల్ల హరిగోపాల్,గుండవరపు మధుసూదన్ రావు, సత్రం రమేష్,ఠాకూర్ శైలందర్,ప్రసాద్,దార కల్యాణి,వంశీ,తదితరులు పాల్గొన్నా



## అందరికీ ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్



**వాంకిడి, మార్చ్ 05,సూర్య మేజర్ న్యూస్,**

మండలం లోని ఖిరిడి గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మైసమ్మ స్థలం వద్ద యూత్ అధ్యక్షులు వడ్లూరి గణేష్ జెండా ఆవిష్కరణ చేశారు. బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి గ్రామ పెద్దమనిషి గోగర్ల తిరుపతి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ అందరికీ ఆదర్శ ప్రాయుడు 1908 సంవత్సరం ఏప్రిల్ 5న బీహార్‌లో జన్మించారు. బడుగు బలహీన వర్గాల కోసం స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఉప ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సమ సమాజ స్థాపనకై కృషిచేసిన వ్యక్తి స్వతంత్ర సమరయోధుడు అయినా జీవిత చరిత్రని ప్రజలకు తెలుపాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఒక్కరివాడు కాదు అందరివాడు అందరు కలిసి ఆయన జయంతి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ లాంచనాలతో బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, మాజీ ఉపసర్పంచ్ కొట్రంగె సాగర్, మాజీ కుల పెద్ద వడ్లురి చంద్రయ్య రామయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రచార కార్యదర్శి వడ్లురి లింగమూర్తి, కెవిపిఎస్ మండల నాయకులు వడ్లురి వెంకటేష్, మరియు వడ్లూరి నాగేష్, సోమయ్య శంకర్ , మహిళలు సునీత వైశాలి, శ్రీజ,పద్మ , కవిత సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి

**ఆదిలాబాద్ రూరల్,05ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్ :**

కాంగ్రెస్ అసెంబ్లీ ఇంఛార్జి కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు , బడుగు బలహీన వర్గాల పెన్నిధి బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రాం చౌక్ వద్దకు భారీగా చేరుకున్న కాంగ్రెస్ శ్రేణులు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. కేంద్రంలో అత్యధిక కాలం మంత్రిగా పని చేసి బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని సేవలందించారని డీసీసీబీ ఛైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. అంటరాని తనం నిర్మూలనకు విశేషంగా కృషి చేసారని కితాబిచ్చారు.సమ సమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా శ్రమించిన కృషీవలుడని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆ మహనీయుని అడుగు జాడల్లో నడవాలని,ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలని నాయకులు , కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ,జైనథ్ జడ్పీటీసీ తుమ్మల అరుంధతి- వెంకట్ రెడ్డి,పార్లమెంట్ కో. ఆర్డినేటర్ సెడ్మాకి ఆనంద్ రావు, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్,,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాయిన్ వార్ గంగా రెడ్డి,గోపిడి రుక్మ రెడ్డి,బండి దేవిదాస్ చారి,సుధాకర్ గౌడ్, తమ్మల చందు,మునిగేల విట్టల్,కోరేటి కిషన్,కయ్యుమ్,రఫీక్,శ్రీ రామ్ తదితరులు పాల్గొన్నారు.





## సమస్యాత్మక,మారుమూల రెండూ పోలింగ్ కేంద్రాల్ని సందర్శించిన జిల్లా ఎస్పి కె సురేష్ కుమార్

**- నిర్భయంగా ఓటు వేయండి మావోయిస్ట్ లకు ఎవరు భయపడవద్దు మీకు భద్రతగా మేముంటాం**



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి కె సురేష్ కుమార్ శుక్రవారం సిర్పూర్ యు పోలీస్ స్టేషన్ పరిధిలోని మారుమూల,సమస్యాత్మక మావోయిస్టు ప్రాబల్యం ఉన్న దేవుడిపల్లి, బాబ్జిపేట రెండూ పోలింగ్ కేంద్రాల్ని సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఎస్పి మాట్లాడుతూ..మావోయిస్ట్ ప్రాబల్యం ఉన్నందున ఓటు వేయడానికి ఎవరు భయపడవద్దని మీ అందరికీ పోలీసు



బలగాలు తోడుగా ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును ప్రజాస్వామ్య బద్ధంగా వినియోగించుకొని మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో తమ పాత్ర పోషించాలని,ప్రజలలో ఎన్నికల పట్ల విశ్వాసాన్ని పెంపొందించే దిశగా సమావేశం నిర్వహించడం జరిగింది.యువత,ప్రజలు మావోయిస్టు , ఇతర ప్రలోబాలకు లోనూ కావద్దని,వారికి సహకరించవద్దని తెలియజేశారు.స్వేచ్ఛ పూరిత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు, అపరిచిత వ్యక్తుల మాయ మాటలు నమ్మవద్దని, పోలీసులు ఎల్లపుడూ ప్రజలకు అందుబాటులో ఉండి,సహకరిస్తారని తెలియజేశారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరించిన లేదా అనుమానాస్పద వ్యక్తుల సమాచారం తెలిస్తే వెంటనే పోలీస్ స్టేషన్ లో తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య, జైనూర్ సిఐ అంజన్న, ఎస్ఐ లు సందీప్,ప్రవీణ్ , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏనుగు దాడిలో మరణించిన రైతు బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెంచికల్పేట్,05ఏప్రిల్,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని కొండపల్లి గ్రామంలో గురువారం ఏనుగు దాడిలో మరణించిన పేంచికల్పేట మండల కొండపెల్లి గ్రామ కారు పొచ్చన్న కుటుంబాన్ని పరామర్శించి. ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, ఆర్థికసాయం అందజేసిన సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్.అయన మాట్లాడుతూ.సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా , కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ అనిల్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వార్ల తిరుపతి మండల మాజీ సర్పంచి ఉపాసీ సంజీవ్ మండల అధ్యక్షులు బోయార్ బండు మండల యూత్ అధ్యక్షులు ఏలకరి లచ్చన్న మరియు ఎస్టీ సెల అధ్యక్షులు సుంకే తిరుపతి , మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.



## సిర్పూర్ యు, కెరామెరి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సురేష్ కుమార్



**ఆసిఫాబాద్ ప్రతినిధి 5 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని డివిజన్ పరిధిలో గల సిర్పూర్ యు కెరమెరి పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇందులో భాగంగా పోలీస్



స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా పోలీస్ స్టేషన్ లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి పలు సూచనలు



చేశారు. ఇందులో భాగంగా...పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపుర్వకంగా ఉంటూ వారి యొక్క సమస్యలను ఓపికతో విని వాటిని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సిబ్బంది పోలీసు స్టేషన్ లోని ప్రతి గ్రామం గురించి అవగాహన కల్గివుండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి ప్రతిఫలం దక్కుతుందని తెలియజేశారు.అదేవిదంగా ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎలక్షన్స్ కు సంబంధించి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళి రాజకీయ పార్టీలకు,వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా పారదర్శకంగా పక్కా అమలు చేయాలని సూచించారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చెక్పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తతో విధులను నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డిఎస్పి సదయ్య, సిఐలు అంజన్న,శ్రీనివాస్, ఎస్ఐ సాగర్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# మానవునికి ప్రేమా,వినయం సహనాన్ని నేర్పేదే రంజాన్ మాసం ప్రత్యేకత

**రంజాన్ మాసం విశిష్టత పట్ల ప్రత్యేక కథనం**
**ముస్లిం అతి పవిత్ర పండగ రంజాన్. రంజాన్ పండుగకు ఓనెల ముందు నుంచే ముస్లింలు అతి పవిత్రంగా ఉపవాస దీక్షను పాటిస్తారు. అయితే ఇదే మాసంలో వాళ్లు దాన ధర్మాలు కూడా విపరీతంగా చేస్తారు. అత్యంత పేదవారికి తోచని సాయం చేస్తుంటారు. బట్టలు, డబ్బులు, ఆహారాన్ని పంపిణీ చేస్తుంటారు. రంజాన్ మాసం మానవునికి ప్రేమ,వినయం,సహనానికి, అలవాటు పడటం నేర్పుతుంది.**

**ఆదిలాబాద్ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్,**

ముస్లింలకు ముఖ్యమైన ఐదు విధులైన ఈమాన్, నమాజ్, జకాత్, రోజా, హజ్‌లలో రోజాను రంజాన్ మాసంలో త్రికరణ శుద్ధితో ఆచరిస్తారు. ఉపవాసాన్ని అరబ్బీలో 'సౌమ్' అని, ఉర్దూ భాషలో 'రోజా' అనీ పిలుస్తారు. ఇస్లాంలో 'రోజా' అంటే ఉషోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఆహారపానీయాలు సేవించకుండా మనోవాంఛలకు దూరంగా ఉండడం. ఈమాన్- దైవత్వం పట్ల ప్రగాఢ విశ్వాసం, నమాజ్- ఎనిమిదేళ్ల దాటిన వారు విధిగా 5 సార్లు చేయాలి, రోజా- ఉపవాసదీక్షను 8 ఏళ్లు నిండి బాలబాలికలతో సహా అందరూ విధిగా పాటించాలి, జకాత్ / సద్కా-తమ స్తోమతను బట్టి నిర్దేశించిన స్థాయిలో దానధర్మాలు చేయడంగా చెప్పవచ్చు.

### సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు...ఉపవాస దీక్షలు



రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగ కుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహరీతో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగుస్తుంది.

### సుర్మా'తో కళ్లకు కొత్త అందం

కళ్లకు 'సుర్మా' పెట్టుకోవడం కూడా ముస్లింలు సున్నత్ గానే భావిస్తారు. ప్రవక్త హజరత్ మహ్మద్ స్వల్లెలహు అలేహి వ సల్లం, సుర్మా పెట్టుకునేవారని అంటారు. కాటుక లాగే కళ్లకు రాసుకునే సుర్మా పౌడర్ రూపంలో ఉంటుంది. ముస్లింలు అందమైన భరిణెల్లో వీటిని దాచుకొని ఇంటికి వచ్చిన అతిథులకు అత్తరుతో పాటు కళ్లకు పెట్టు కోవడానికి కూడా ఇవ్వడం సంప్రదాయం. ప్రతి నమాజుకు ముందు సంప్రదాయం ప్రకారం ముఖం, కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుని సుర్మా పెట్టుకుంటారు, ఇది కళ్ళకు మేలుచేస్తుంది

### నమాజ్ విశిష్టత

ప్రతి మాసంలోను నిత్యం ఐదు పూటలు నమాజు తోపాటు,శుక్రవారం రోజున ముస్లింలు నమాజ్ చేయడం ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఇక రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజ్ చేయించడం ప్రశస్తమైనది. మసీద్ కు వెళ్ళలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రార్థన చేసి భగవంతుడి కృపకు పాత్రులవుతారు. ముస్లింలు రంజాన్ ఆఖరు పది రోజులు ఇళ్ళు వదలి మసీదుల్లో ఉంటూ మహాప్రవక్త అల్లాహ్ గురించి ప్రార్థనలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకుంటారు.

### జకాత్:

ఇస్లాం నిర్దేశించిన సిద్ధాంతాల్లో జకాత్ నాలుగోది. జకాత్ అనగా దానం. ఇది మానవుల్లో త్యాగం, సానుభూతి, సహకారాలను పెంపొందిస్తుంది. ప్రతి ఒక్కరూ తమకు ఉన్న దానిలోనే అవసరమున్న వారికి ఎంతో కొంత ఇచ్చి ఆదుకోవాలి. తమ వద్ద ఉన్న బంగారం, వెండి, రొక్కం, ఆ సంవత్సరం పండిన పంట, వ్యాపారం కోసం నిర్దేశించబడి ఉన్న సరుకులు, చివరకి తమ వద్ద ఉన్న పశువుల వెల కట్టి అందులో నుంచి 2.5శాతం విధిగా దానం చేయాల్సి ఉంటుంది. నిరుపేదలు సైతం ఆనందోత్సాహాల మధ్య పండుగ జరుపుకోవాలనేదే దీని ముఖ్య ఉద్దేశం.

### (ఫిత్ర దానం)

షవ్వాల్ నెల మొదటి తేదీ ఈద్-ఉల్-ఫితర్ పండుగ అంటారు.పండుగ రోజు నమాజ్ ప్రార్థనకు ముందు పేదలకిచ్చే దానమే ఫిత్రా. అందుకే ఈ పండుగను ఈద్--ఉల్--ఫిత్ర్ అని పేరు వచ్చింది. షరియత్ పరిభాషలో ఫిత్రా అంటే ఉపవాసాల పాటింపులో మనిషి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా పొరపాట్లు, లోపాలు జరుగుతూనే ఉంటాయి. ఆ లోపాల పరిహారార్థం చేసేదే ఫిత్రా దానం.సమాజంలోని నిరుపేదలకు, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారు కూడా ఇతరులతో పాటు పండుగల్లో మంచి వస్త్రాలు ధరించి మంచి వంటకాలు ఆరగించే వీలు కల్పిస్తుంది. పావు తక్కువ రెండు సేర్ల గోదుమల తూకానికి సరిపడా పైకాన్ని కదు నిరుపేదలకు దైవం పేరిట ప్రతి ముస్లిం దానం చేయాలి.

### దానధర్మాలు ఎందుకు చేస్తారు..?

ఖురాన్ సిద్ధాంతం ప్రకారం తాము సంపాదించిన దానిలో పేదవారి కొరకు కనీసం నూటికి రెండు రూపాయలు అయినా దానధర్మం చేయాలని భావిస్తారు, పండ్లు, గోధుమలు, సేమియా, బట్టలు, బంగారం మొదలినవి దానం చేయాలని ఖురాన్ చెబుతోంది.



రంజాన్ నెలలో ఇలా దానం చేస్తే నిరుపేద వారు కూడా పండుగ పూట సంతోషంగా ఉంటారని ముస్లిం పెద్దలు చెబుతుంటారు. ఈ దానధర్మ గుణం ,భక్తి భావాన సంవత్సరం మొత్తం అనుసరించాలని పవిత్ర రంజాన్ నెలతో ప్రారంబిస్తారు. ఆకలి అంటే ఎంత కఠినంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తే తప్ప అనుభవంలోకి రాదు అనే భావనతో ఈ రంజాన్ 'రోజా' ఉపవాసదీక్షలు అనే సూత్రాన్ని ప్రతిపాదించారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు, నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కొరకు మానవత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత శాతం కేటాయించి సాటివారికి దాన ధర్మాలు చేయాలి అని సూచించారు, మనకు ఆకలి వేస్తే భరించడం ఎంత కష్టమో 'రోజా' ఉపవాసం ద్వార తెలియజేసి సాటి నిరుపేదలకు దానధర్మాలు చేయమని పవిత్ర ఖురాన్ సూచిస్తుంది. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలి, లేదా వినాలి అనే నియమమం కుడా ఉంది

### ఈద్--ఉల్--ఫితర్.

నెల రోజులపాటు రంజాన్ దీక్షలు పాటించిన ముస్లింలు మాసం అనంతరం షవ్వాల్ మాసపు మొదటి రోజు జరుపుకొనే పండుగే ఈద్--ఉల్--ఫితర్. ఈ రోజు ఉదయాన్నే తలంటు స్నానాలు చేసి, కొత్త బట్టలను ధరించి, ఇతర్ పూసుకొని ఊరి చివరన ఉండే ఈద్‌గాహ్‌లలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని 'ఈద్--ముబారక్' అంటూ శుభాకాంక్షలు చెప్పుకొంటారు.రంజాన్ పండగ రోజు షీర్ ఖుర్మా అనే తీపి వంటకం అందరినీ నోరూరిస్తుంది. ధనికులు, పేదలు అంతా ఒకే భావన, ప్రేమాభిమానాలు, సమైకృతా సామరస్యాలు నెలకొల్పడంలో ఈ పండుగ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఈ పండుగ తర్వాత మరో 6 రోజులపాటు షవ్వాల్ దీక్షలను కూడా పాటిస్తారు.



## ఉట్నూర్ మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా



**ఆదిలాబాద్ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్**

ఇంద్రవెల్లి మండలంలోని భూర్సాన్ పటార్,రాంజీ గూడ ఉట్నూర్ లోని ఉమ్రి,కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రాంజీ గూడ లోని ఓపెన్ వెల్ ( బావి) ని పరిశీలించారు . గ్రామస్థులు బావి నీరు ను గత కొంత కాలంగా వాడడం లేదని,ఆ నీటిని వ్యవసాయానికి



వాడుతున్నారని, రాంజీ గూడ నుండి భూర్సాన్ పటార్ కి రెండు కిలో మీటర్ల దూరంలో ఉందని జనాభా మొత్తం 290 ఉన్నారని ఈ ఈ వివరించారు.ఇంతకు ముందే స్పెషల్ డెవలప్ ఫండ్ కింద మంజూరైన 5 లక్షల రూపాయలు రాంజీ గూడ బావి నుండి బూర్షన్ పటార్ రెండు కిలో మీటర్ల వరకు పైప్ లైన్ పనులు ప్రారంభించాలని ,అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మౌళిక సదుపాయాల కల్పన కొరకు ఇంతకు ముందే మంజూరైన 3.60 లక్షల రూపాయలతో త్రాగునీరు, తరగతి గదుల రిపెర్స్, విద్యుత్, టాయిలెట్స్ రెపర్స్. జూన్ 10 లోగా చేయించుకోవాలని అమ్మా ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ కు తెలిపారు. అంతకుముందు జిల్లా పాలనాధికారి గ్రామం లో ఉన్న సమస్యలను గ్రామ పటేల్ ను అడిగి తెలుసుకొని పరిష్కరిస్తామని అన్నారు.అనంతరం ఉట్నూర్ ఉమ్రీ గ్రామం పర్యటించి ఉమ్రి లో ఎక్కడెక్కడ త్రాగునీటి సమస్య పై గ్రామస్తులను అడగగా మిషన్ భగీరథ నీరు రెండు మూడు రోజులకు ఒకసారి వస్తుందని,ఆ వచ్చిన నీరు ట్యాంక్ నిండడం లేదని తెలిపారు.దీనికి సంబంధించి టాంకర్లతో నీటిని సరఫరా చేయాలని, శాశ్వత పరిష్కారం కొరకు ఉమ్రికి రెండు కిలమీటర్ల దూరంలో చెరువు ఉందని తెలుపగా సర్వే చేసి రిపోర్ట్ సమర్పించాలని సంభదిత ఎస్ సి ని ఆదేశించారు.అనంతరం ఆంజనేయస్వామిని దర్శించుకొని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని గదులను పరిశీలించి ఎన్ ఆర్ సి, ఎస్ ఎన్ సి యూ,లో ఉన్న శ్యామ్ మామ్ పిల్లల ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల చార్ట్ ఏర్పాటు చేసినట్లుగానే స్టాఫ్ నర్స్, సిబ్బంది డ్యూటీల వారిగా చార్ట్ ఏర్పాటు చేయాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## బలహీన, అణగారిన వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్

### - జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,ఏప్రిల్ 05,సూర్య మేజర్ న్యూస్ :**

బలహీన, అణగారిన వర్గాల సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన



వేడుకలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులముల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్ తో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు వివిధ శాఖలలో కేంద్రమంత్రిగా విశిష్ట సేవలు అందించారని అన్నారు. సమాజంలో వివక్షపై పాఠశాల స్థాయి నుండి వ్యతిరేకిస్తూ బలహీన, అణగారిన వర్గాల సమానత్వం కోసం కృషి చేశారని



అన్నారు. భారతదేశ ఉప ప్రధానిగా, వ్యవసాయ, ఆహార, రక్షణ శాఖలతో పాటు వివిధ శాఖలలో మంత్రిగా అనేక సంస్కరణల ద్వారా ప్రజల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించారని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషి సదా స్మరణీయమని, ఆయన ఆచరించిన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సంక్షేమం దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని, మహనీయులు అందించిన ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలక్షన్ సమీపిస్తున్న సమయంలో కాంగ్రెస్‌లో భారీగా చేరుకలు



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ రెడ్డి , బీసీ సెల్ ప్రెసిడెంట్ ఉమామహేశ్వర్, మండల్ వైస్ ప్రెసిడెంట్ అజీమ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ నుండి టిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు హైమద్ అలీ ( మాజీ నరసాపూర్ మండల్ మైనార్టీ ప్రెసిడెంట్ ), వైస్ ప్రెసిడెంట్ ఎండి గౌస్, జాగృతి మండల ప్రెసిడెంట్ రాజు, ఇజాజ్, సాజిద్,ఎండి సమద్, పాషిత్ పటేల్ గఫూర్, హర్షద్ అలీ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు నచ్చి, కాంగ్రెస్ పార్టీ తోటి అభివృద్ధి సాధ్యమవుతుందని నిర్మల్ డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.నిర్మల్ జిల్లా కేంద్రం నుండి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మనోజ్ యాదవ్ , సోషల్ వర్కర్ సిలారి నవీన్, రైతు సమన్వయ సమితి జనరల్ సెక్రెటరీ పిండి శ్రీనివాస్ యాదవ్, బిట్ల అశోక్, బైకన అశోక్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలకు ఆకర్షితులై డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్నం నరేందర్, కొంతం గణేష్ , బురాజ్ పాల్గొనడం జరిగింది.

## మున్నూరు కాపు యువజన మిత్రమండలి ఆద్వర్యంలో డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావును సంఘ సభ్యులు శాలువతో సత్కారం

**నిర్మల్ ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్**

మున్నూరు కాపు యువజన మిత్రమండలి కమిటీ మెంబర్‌లు మరియు సభ్యులు డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావును సంఘ సభ్యులు శాలువతో సత్కరించి పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి



తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పూదరి అరవింద్,అధ్యక్షులు గంట రాకేష్, నాందేడ్ చిన్ను ,ఆకుల ప్రవీణ్, ఒడన్నాం నరేందర్ అనిల్, మారుకుంటా అనిల్, ఆరే చిరంజీవి, పూదరి శివ, అడ్డు శ్రీకాంత్, గడ్డింటి ప్రశాంత్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలు

**నిర్మల్ ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 116 వ జయంతి వేడుకలను శ్రీహరి రావు క్యాంపు కార్యాలయం జరపడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిసిసి చైర్మన్ కూచాడి శ్రీహరి రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, వేణు, రాజేశ్వర్, బొల్లోజీ నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ రైతు సత్యాగ్రహ దీక్ష



**నిర్మల్ ,ఏప్రిల్ 05, సూర్య మేజర్ న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయాలపై ఉన్న ప్రేమ, రైతులపై లేదు.సర్కార్ కు ముందుచూపు లేకపోవడంతోనే పంటలు ఎండిపోయాయి.ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా సాగు నీరు, విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేశారు.ఎన్నికల సమయంలో అన్నదాతలకు అబద్ధపు హామీలు ఆశ చూపి అధికారంలోకి వచ్చారు.ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు.రూ.2 లక్షల రుణమాఫీ ఇవ్వలేదు.పంటకు రూ. 500 బోనస్ ఇవ్వలేదు.రూ. 15000 రైతు భరోసా సాయం ఇవ్వలేదు.కౌలు రైతులకు రూ. 12000 సాయం ఇవ్వలేదు.సాగు నీరు లేదు, సబ్సిడీలు లేవు.ఇప్పుడు పంటలు ఎండిపోతే పరిహారం ఇచ్చే దిక్కు లేదు.వెంటనే పంట నష్టపోయిన రైతులకు సాయం అందించాలి.రైతులకు ఇచ్చిన హామీల విషయంలో అన్నదాతలకు క్షమాపణ చెప్పాలి.దమ్ముంటే హామీలు అమలు చేశాకే లోక్ సత్తా ఎన్నికల ప్రచారానికి రావాలి.లేకుంటే ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ నేతలను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తారు.

## 62 మందికి షోకాజ్ నోటీసులు



**నిర్మల్ ప్రతినిధి ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్‌లోని సెయింట్ థామస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం కోసం విధులకు రావాల్సిన స్పెషల్ అసిస్టెంట్లు 62 మంది గైర్హాజరయ్యారు. దీంతో వారికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు జిల్లా విద్యాధికారి రవీందర్ రెడ్డి తెలిపారు. మూల్యాంకనానికి విధులు కేటాయించబడ్డ ఉపాధ్యాయులు రేపటిలోగా (శనివారం) హాజరుకావాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆదివాసీల సమావేశాన్ని విజయవంతం చేయండి

**నిర్మల్, ఏప్రిల్ 05, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రజా సంఘాల కార్యాలయంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కళ్లే లక్ష్మణ్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి తొడసం శంబు మాట్లాడుతూ ఏప్రిల్ 6న ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్మల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఆదివాసీలు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు.



## జగ్జీవన్ రామ్ 116వ ఘనంగా జయంతి వేడుకలు - చిత్రపటానికి.పూలమాల వేస్తున్న.అంబేద్కర్ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్పకుర్తి నారాయణ



**లక్షెట్టిపేట,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రంగపేట గ్రామంలో శుక్రవారం . జగ్జీవన్ రామ్. 116 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుల, జాతి, లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిప్పకుర్తి నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. భారతదేశ చరిత్రలో జాతీయ మహానాయకుడిగా వినతికెక్కిన డాక్టర్ నవభారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ తరువాత భారత జాతీయ రాజకీయ సామాజిక రంగాలను అంతగా ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. 1908 వ సంవత్సరంలో జన్మించారని, బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు చేసిన నాయకుడన్నారు. భారతదేశ రాజకీయాల్లో ముఖ్య పాత్ర వహించిన వ్యక్తి అని ఎస్సీ, ఎస్టీ , బీసీ, ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం పాటుపడ్డారన్నారు. ఆయన జయంతి ఉత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదే విదంగా అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడువాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. మహేష్. మహేందర్ మల్లేష్. నరసయ్య. ప్రదీప్. సతీష్. కిషన్. వెంకటేష్. శ్రీకాంత్. అర్జయ్యా. సిసింద్రీ. తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఘనంగా జయంతి వేడుకలు



**నిర్మల్ ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యుస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బహుముఖ ప్రజ్ఞాశాలి, భారత తొలి ఉప ప్రధాని, డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ కమిషనర్ సివిఎన్ రాజు, కౌన్సిలర్లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈ హరి భువన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఖానాపూర్ రూరల్ ,ఏప్రిల్ 5సూర్య మేజర్ న్యూస్**

భారత మాజీ ఉప ప్రధాని, కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత డా.బాబు జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా భీ ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జి భూక్యా జాన్సన్ నాయక్ వారి క్యాంపు కార్యాలయంలో చిత్రపటానికి పుష్పాంజలు ఘటించి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బోథ్ సోనాలలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బోథ్,ఏప్రిల్ 05, సూర్య మేజర్ న్యూస్**



బోథ్ సోనాల మండల కేంద్రల లో స్వతంత్ర సమరయోధుడు, మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రి, ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జయంతిని పురస్కరించుకొని సోనాల మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు



ప్రధాన కూడళ్లల్లో ఊరేగింపు చేపట్టి అంబేద్కర్ విగ్రహం యందు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్ మాట్లాడుతూ బాబుజగజీవన్ రామ్ నాటి కాలంలో బహుజనుల కోసం డిప్రెషన్ క్లాసెస్ స్థాపించి ఎంతోమందిని చైతన్యం చేసి బహుజన వాదాన్ని బలపరిచిన వ్యక్తి అని అతను కార్మిక శాఖ మంత్రిగా, ప్రధానిగా ఎన్నో పదవులకు వన్నెతెచ్చిన మహానుభావుడని తెలియజేశారు.



ఇట్టి కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు భగత్ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి కొండమడుగు లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సంజయ్, మాజీ అధ్యక్షులు బత్తుల రమేష్, భీమ్ రావ్ పాటిల్, మద్దేల మహేష్, సోన్న హరీష్,మరియు నాయకులు మాజీ ఎంపిటీసీ లంక లలిత,గాజుల పోతన్న,ప్రేమ్ రాజ్, అమృత్ రావ్,అనిల్, ప్రవీణ్, సోమన్న, హరీష్, రవి, శేఖర్,దశరథ్,నవీన్, సంగపాల్, స్వామి రాజారామ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**తలమడుగు,ఏప్రిల్ 05, సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమాన్ని బరంపూర్ మాదిగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామంలో డప్పు వాయిద్యాల తో ఊరేగింపు నిర్వహించి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ కుల సంఘ సభ్యులు నరేందర్, అశోక్,నగేశ్,మహేందర్,నంద కిషోర్,గ్రామ పెద్దలు కేదారీశ్వర్ రెడ్డి,ప్రతాప్ , రంజిత్ రెడ్డి,వినోద్ ప్రెమెందర్.వివిధ కుల సంఘ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఘనంగాబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**నేరడిగొండ,ఏప్రిల్ 5,సూర్యమేజర్ న్యూస్**

అంబెడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నేరడిగొండ



మండలంలోని గ్రామలలో శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించి, ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరు పొందిన స్వాతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త, రాజకీయవేత్త ,భారత దేశ పార్లమెంటులో 40 ఏళ్ల పాటుగా వివిధ పదవులు నిర్వహించిన వ్యక్తి భారతదేశ ఉప ప్రధాని సమసమాజ స్థాపనకై కృషి చేసిన కృషీవలుడు అని కొనియడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దావుల దినేష్ ప్రధాన కార్యదర్శి లింగపెల్లి సురేష్,కోశాధికారి ఉడుగుల అభిలాష్,కార్యదర్శి లు ఒడ్డెపల్లి సురేష్,చించు రవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని లోని రౌడీషీటర్స్‌కి కౌన్సిలింగ్

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. - రౌడీ షీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేకంగా నిఘా - మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తాం - పి.సదయ్య డి.ఎస్.పి ఆసిఫాబాద్.**

ఆసిఫాబాద్ ప్రతినిధి 5 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్

ఏలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో ఉంటే రౌడీ షీట్ ఎత్తివేస్తాం. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో , ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సబ్ డివిజన్ లోని రౌడీషీటర్లలో మార్పు కోసం డి.ఎస్.పి సదయ్య కౌన్సిలింగ్ నిర్వహించారు. డి.ఎస్.పి నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో కొనసాగాలని, హుందాగా జీవించాలని సూచించారు. నేరస్తుల తొందరపాటులో నేరాలు చేసినా వారి కుటుంబ సభ్యులు సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ దర్యాప్తు పద్దతులలో ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది కావున "నేరస్థులు ఎవరూ చట్టం నుంచి తప్పించుకోవడం అసాధ్యం" చట్టం ముందు అందరూ సమానులే అని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఏ నేరం చేసినా పోలీసులు గుర్తిస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు. నేరం చేసే ముందు, మీరు (రౌడీ షీటర్లు) మీ కుటుంబాలు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాలి అని అన్నారు. నేరాల నియంత్రణలో మీరు భాగస్వామ్యు లు కావాలి అన్నారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. నేరప్రవృత్తిని మార్చుకోవడానికి ఒక అవకాశం ఇస్తున్నామని, ఒకవేళ మారకపోతే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. గత పది సంవత్సరాల నుండి ఎలాంటి నేరాలకు పాల్పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండి పూర్తిగా మారితే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని డి.ఎస్.పి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సతీష్ వాంకిడి సీఐ శ్రీనివాస్ రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ ఆసిఫాబాద్ పట్టణ ఎస్సై ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# నగదు స్వాధీనం

**లక్ష్మణ చాంద, ఏప్రిల్05,సూర్య మేజర్ న్యూస్:**



మండలంలోని కనకాపూర్ జాతీయ రహదారి పైన శుక్రవారం సోన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. నవీన్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలో భాగంగా పీచర గ్రామానికి చెందిన పోచంపల్లి రఘునందన్ అనే వ్యక్తి మారుతి షిఫ్ట్ కార్ లో వెళ్తుండగా పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 1.44000 వేల రూపాయల నగదును స్వాధీన పరచు కున్నారు. ఎన్నికల కోడ్ నిబంధనల్లో భాగంగా 50వేల రూపాయల కన్నా ఎక్కువ వెంట డబ్బును తీసుకొని పోరాదని తెలిపారు. ఇట్టి డబ్బును కలెక్టరేట్లో గ్రీవెన్స్ కమిటీలో డిపాజిట్ చేయడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. సరైన ధ్రువ పత్రాలు చూయించి ఇట్టి డబ్బులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శ్రీకాంత్, ఏఎస్ఐ. నారాయణరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

## నీళ్ల కోసం తప్పని తిప్పలు

**బోథ్ ఏప్రిల్ 5,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో తాగునీటి సమస్యలు మొదలైనాయి. గత కొన్ని రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో వాతావరణ మార్పుల వల్ల ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో భూగర్భ జలాలు అడుగంటడంతో బోథ్ ప్రజలకు నీటి కష్టాలు మొదలైనాయి . ఒకవైపు బోర్లలో నీళ్లు లేక , మరో వైపు మిషన్ భగీరథ నీళ్లు కూడా రాకపోవడంతో ప్రజలకు నీటి కష్టాలు రెండింతలు అయ్యాయి. ఇప్పటికీ మిషన్ భగీరథ పనులు బోథ్ మండల కేంద్రంలో కొన్ని వార్డులలో అసంపూర్తిగానే మిగిలి ఉన్నాయి. పూర్తయిన వార్డ్ లలో కూడా ఒకటి రెండు బకెట్లకు మించి నీళ్లు రావడం లేదని, అవికూడా బురద నీళ్లు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. వేసవికాలం రెండు నెలలు ఉండడంతో,ఇంకా ఎలాంటి నీటి కష్టాలు చూడాల్సి వస్తుందో అని బోథ్ ప్రజలు భయపడుతున్నారు. ఈ విషయంపై బోథ్ ఈవో అంజయ్య ను వివరణ కోరగా. నీటి సమస్య గత మూడు నాలుగు రోజులుగా ఉన్నది వాస్తవమే అని అయితే, బోథ్ లోనే కొన్ని ప్రాంతాల్లో బోర్లు వేయించి ప్రజలకు నీళ్ళు ఇస్తామని తెలుపడం జరిగింది. ఈ సమస్యను శనివారం లోగ పరిష్కరించి ప్రజలకు నీళ్ల అందిస్తామని తెలపడం జరిగింది. మిషన్ భగీరథ ఎ.ఇ కళ్యాణ్ ను వివరణ కోరగా భగీరథ పైప్ లైన్ లలో చిన్న చిన్న రిపేర్లు ఉన్నాయని, త్వరలోనే వాటిని కూడా పరిష్కరించి భగీరథ నీటిని అందుబాటులోకి చేస్తామని తెలిపారు.



## నీటి సమస్యలు తెలుసుకోవడానికి గ్రామంలో పర్యటించిన ఎంపీపీ





**జైనూర్ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పట్నాపూర్ కర్ణం గూడ, బాబులు గూడ గ్రామాలను శుక్రవారం సందర్శించారు. ఆయా గ్రామాల్లోని సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో నీటి సమస్యలపై తెలుసుకొని నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు ప్రస్తుతం నీటి ఎద్దడి ఆయా గ్రామాల్లో లేదని ఎంపీపీ తిరుమల విశ్వనాథ్, ఎంపీడీవో ప్రభుదయ తెలిపారు జిల్లా కలెక్టర్ నీటి ఎద్దడి సమస్యలపై దృష్టి సారించాలని ఆదేశించడంతో గ్రామాల్లో సందర్శించి నీటి ఎద్దడితో పాటుపలు సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆయ గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్య అంతగా లేదని జిల్లా కలెక్టర్ పట్నాపూర్ కర్ణం కూడా బాబులు కూడా నూతన బోర్వెల్ మంజూరు చేయించారని త్వరలోనే నూతన బోర్వెల్లు వేయిస్తామని అన్నారు మే నెలలో నీటి ఎద్దడి సమస్యలకు పరిస్థితులు ఉన్నాయని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయిస్తామని ఎంపీడీవో ప్రభు దయ తెలిపారు. ఆయా గ్రామాల్లో నీటి ఎద్దడి ఉన్నట్లు వచ్చిన సమాచారం వాస్తవం కాదని ఎంపీడీవో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఖలీల్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామాలలో తాగు నీటి సమస్యను పరిష్కరిస్తా:

**- ఆడే గజేందర్ కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్**

**బోథ్ ఏప్రిల్ 5సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం వేసవికాలం దృష్టిలో ఉంచుకొని భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో గిరిజన గ్రామాల్లో ప్రజలకు, మూగజీవాలకు తాగునీటి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది కావున బోథ్ నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఉన్న ముఖ్యంగా అటవీ గిరిజన గ్రామాల్లో ప్రధానంగా తాగునీటి సమస్య ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అన్ని గిరిజన గ్రామాలకు తాగునీటి సౌకర్యం అందే విధంగా ప్రభుత్వ అధికారులకు నివేదికలు పంపించానని అమలయ్యే విధంగా చొరవ చూపుతానని నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో లేకుండా చూస్తానని తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజన్న పల్లె గ్రామంలో పర్యటిస్తూ ఆదివాసి ఆడబిడ్డ ఆత్రం సుగుణ గారిని భారీ మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపవలసిందిగా కోరారు. గ్రామంలో ఉన్న పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యలకు వెంటనే పరిష్కారం చూపిస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎం.సీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి చంటి పసుల యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ పోత రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సీనియర్ నాయకులు గాజుల పోతన్న , విజయ భాస్కర్ రెడ్డి, సోయం రమేష్ , సంఘ పాల్ , తదితరులు పాల్గొన్నారు.



## మా పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్.**

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలైన చిన్నారులకు చేయూతనందించి బాసటగా నిలిచారు మా పద్మావతి వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు. వారికి పన్నెండు వేల ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం అందించి వారి సేవ దృక్పథాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది రంజిత్ గౌడ్ మాట్లాడుతూ మందమర్రి పట్టణంలోని సరస్వతి శిశు



మందిర్ సమీపంలో నివాసం ఉంటూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో తల్లి, తండ్రి మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మారడంతో హృదయ విదారక ఘటన చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు నెలల క్రితం మంచిర్యాలలో సెంట్రింగ్ పని చేస్తూ భవనంపై నుంచి కిందపడి తండ్రి ఒజ్జ శ్యామ్ మృతి చెందగా, తల్లి భూమక్క ఆరోగ్య పరిస్థితి బాగాలేక ఇటీవల మృతి చెందిందని తెలిపారు. చిన్న వయస్సులోనే తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఒజ్జ హార్దిక్ (6), కార్తిక్ (4) లకు దాతల సహకారంతో సేకరించిన సహాయాన్ని శుక్రవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, గుడ్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు బర్ర ఆంజనేయులు, చెన్నూరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సట్ల సంతోష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్, నాయకులు రాయబారపు కిరణ్, సతీష్, శ్రీనివాస్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**జైనూర్ ఏప్రిల్ 05 సూర్య మేజర్ న్యూస్**

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాజైనూర్ మండలం లోని జంగావ్, పొచం లోద్ది,. దుబ్బగూడ,.మార్లావాయి,జామీని గ్రామాల్లో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని వధు వరులను ఆశీర్వదించి, కానుకలు అందించారు వధూవరులకు వివాహ శుభాకాంక్షలను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తెలియజేశారు.మీవారి వెంట.బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లాలా . మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కనక యాదవ్ రావు వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ ఎంపీటీసీ కుంర భగవంత్ రావు సర్పంచ్ మడవి భీమ్ రావు .ఆత్రం శంకర్ . గేడం లక్ష్మణ ఉప సర్పంచ్ మడవి చంపత్ .పుర్క జంగు డోంగ్రే సమధాన్ నాయకులు ముండే సతీష్ అబ్దుల్ ఖదీర్.ఆత్రం అనిల్ మూసా.చాంద్ భాయ్ మెస్రం నాగో రావు పరుషు రామ్ నాగోరావు.మనోహర్.ధౌలత్. .తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ కు మరో షాక్

**- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు**



**నిర్మల్ ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ లో చేరిన నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ ఆయన వెంటే మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ కొడకల గంగాధర్ మరో 50 మందికి పైగా హస్తం గూటికి... కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు.బీఆర్ఎస్ పార్టీ కి నిర్మల్ నియోజకవర్గంలో మరో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే చాలామంది ఆ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులంతా కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. కాగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చిలుక రమణ తోపాటు నిర్మల్ లోని మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ కొడకల గంగాధర్, దేవరకోట దేవస్థానం డైరెక్టర్ చిలువేరి గంగాధర్ తో పాటు మరో 50 మందికిపైగా కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు తన క్యాంప్ ఆఫీసులో వీరందరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులవుతున్న నాయకులంతా బేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడం హర్షణీయమన్నారు. వీరందరి చేరికతో జిల్లాలో పార్టీ మరింత పటిష్టమంతమవుతుందన్నారు. ఈ చేరికలన్నీ రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు నాంది కాబోతున్నాయన్నారు. అనంతరం కాంగ్రెస్ లో చేరిన నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో పాటు డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు నేతృత్వంలో ప్రజలకు మరింత సేవ చేసేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు.

## ఆన్ లైన్ మట్కా జూదం ఆడుతున్న ఇద్దరిపై కేసు నమోదు



**కాగజ్ నగర్, ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్:**

కాగజ్ నగర్ పట్టణంలోని నెహ్రూ కాలనీ వద్ద మహమ్మద్ అజ్గర్ హుస్సేన్, అఫ్జల్ బేగ్ అనే వ్యక్తులు నిషేధిత ఆన్ లైన్ మట్కా జూదం ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం సాయంత్రం పట్టణ ఎస్సై అంజయ్య తన సిబ్బంది తో దాడి చేసి నిందితుల ను పట్టుకున్నట్లు టౌన్ సీఐ శంకరయ్య తెలిపారు. ఇద్దరు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లు, 2300 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**.... ఎమ్మెల్యే సమక్షంలో మాజీ సర్పంచ్లు, మాజీ ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు,వందల సంఖ్యలో బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు కాంగ్రెస్‌లో చేరిక**

**కడం,ఏప్రిల్ 5,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.. శుక్రవారం కడెం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్ లో కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు...ముందుగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు...అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ పార్టీ వల్లే సాధ్యమవుతుందన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల గడువులోనే ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 రూపాయలకె గ్యాస్, ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల భీమా, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత కరెంటు పథకాలను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు..త్వరలో మరో రెండు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ చెప్పేది చేస్తుందని,చేసేదే చెబుతుందని అన్నారు..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.. అనంతరం మాజీ సర్పంచ్లు,ఉప సర్పంచ్లు, ఎంపీటీసీలు, వందల సంఖ్యలో బీజేపీ,బిఆర్ఎస్, నాయకులు, లింగాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల లచ్చన్న, బాలవ్వ 300మంది తో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికీ కండువా కప్పి పార్టీలో సాధారంగా ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అలెగ్జాండర్,మండల అధ్యక్షుడు తుమ్మల మల్లేష్,జిల్లా యూత్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి,వాజిద్ ఖాన్,బూషన్,బోదాసు చిన్న రాజన్న, పాకాల రమేష్, మాదాసు నర్సి నర్సయ్య,సందు.రాజేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంతో అక్రమ దందా చేస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసిన బెల్లంపల్లి -2 వ పట్టన పోలీసులు

**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 5 సూర్య మేజర్ న్యూస్,**

పేదల కడుపు కొట్టి వారికి అందాల్సిన బియ్యాన్ని అక్రమమార్గాల్లో విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అయిన అప్ప అక్షయ కుమార్ ని : ద్వారకా కాసిపేట్, తాండూర్ మండలం మరియు ఇందురి శ్రీనివాస్ ని : రెచిని రోడ్, తాండూర్ మండలం అను ఇద్దరు బెల్లంపల్లి -2 వ పట్టన పోలీసులు పట్టుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా మహారాష్ట్ర కి తీసుకోని వెళ్లి అమ్ముతున్నట్లు గుర్తించారు. పక్కా సమాచారంతో 12 రైస్ బాగ్స్ అందాజ 5.4 క్వింటాళ్ల బియ్యాన్ని, మరియు టాటా ఏసీ మ్యాజిక్ స్వాధీనం చేసుకున్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, ఏప్రిల్ 5, సూర్య మేజర్ న్యూస్.**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 116వ జయంతి వేడుకలను శుక్రవారం మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రావు చిత్రపటానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొన్నే వారిని తెలిపారు. దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. బాబు జగ్జీవన్ రాం సామాజిక న్యాయ పోరాట యోధుడుగా, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడుగా, విశిష్ట పార్లమెంటేరియన్ గా, నిజమైన ప్రజాస్వామ్యవాదిగా సమర్థ పరిపాలన అధ్యక్షుడుగా, అసాధారణ ప్రతిభావంతుడైన వక్త అని కొనియాడారు. వెనకబడిన వర్గాల వారికి సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభ్యున్నతికై కృషి చేశాడన్నారు. కుల రహిత సమాజం కోసం పాటుపడిన బడుగు బలహీన వర్గాల నేత అని, దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, టీఎంసీ ఇంచార్జ్ ఏ రఘురాం, డేటా ప్రాసెసింగ్ అధికారి బి శ్యాంబాబు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం గోపికృష్ణ, అవునూరి శంకర్, కాసర్ల రాజలింగు, దుర్గం ప్రభాకర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.